సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,15 ఫిబ్రవరి 2024

పలు దేవాలయాలను,దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే పార్థసారథి

అగిరిపల్లి,మేజర్ న్యూస్: మాజీమంత్రి, పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి బుధవారం మండలంలో పలు గ్రామాలలో పర్యటించారు.మండల పరిధితోటపల్లి గ్రామంలో గల శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన అగిరిపల్లిలో శ్రీ శ్రీ దుగ్గిరాల బాలరావుమ్మ తల్లి మరియు అగిరిపల్లి గట్టుపై యెంచేయున్న శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హజరత్ మహబూబ్ సుభాని దర్గా నిషానిని లో ఎమ్మెల్యే పార్థసారథి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మత గురువులు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు అనంతరం మత గురువులతో కలిసి బాబా వారికి గంధం, పూలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దర్గాను దర్శించుకోవడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గం టిడిపి యువ నాయకులు పర్వతనేని గంగాధర్, నూజివీడు నియోజకవర్గ టీడీపి బిసి సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ చైర్మన్ శొంటీ కృష్ణ, ఉమ్మడి కృష్ణ జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడు మూడే శివశంకర్, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్లు, అగిరిపల్లి గ్రామ ముస్లిం సంఘం అధ్యక్షుడు షేక్ చాన్ భాష, , మైనార్టీ పెద్దలు బాబావలి, ఎస్ ఎస్ బాబు, షకీల్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప.గో.జిల్లా కలెక్టర్ ప్రశాంతి బదిలీ ..
సుమిత్ కుమార్ గాంధీ నియామకం

భీమవరం,మేజర్న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని వ్యవసాయ శాఖ డైరెక్టర్గా బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసింది. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న సుమిత్ కుమార్ ను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లా తొలి కలెక్టర్గా పి.ప్రశాంతి దాదాపుగా 22నెలలు ఆమె పని చేసి ప్రజల,ప్రజాప్రతినిధుల, అధికారుల,స్వచ్ఛంధ సేవా సంస్థల,వివిధ రాజకీయ పార్టీల నాయకుల మన్ననలు పొందారు.భీమవరం పట్టణాభివృద్ధికి ఆమె ఎనలేని సేవ చేశారు.అదే విధంగా వరదల సమయంలోను ఆమె కష్టపడి పని చేసి,జిల్లా యంత్రాంగాన్ని సమర్థవంతంగా,సమన్వయంతో నడిపించి ప్రజల,ప్రభుత్వ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు.

జిల్లాకు సుపరిచితులైన కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ-
పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నియమితులైన సుమిత్ కుమార్ గాంధీ ఈ ప్రాంత ప్రజలకు తెలిసినవారే.సుమిత్ కుమార్ గాంధీ 2014లో నరసాపురం కలెక్టర్గా పదవి బాధ్యతలు స్వీకరించి పనిచేసారు.సబ్ కలెక్టర్ పనిచేసిన సుమిత్ కుమార్ గాంధీకి రెవిన్యూ డివిజన్లోని నరసాపురం,పాలకొల్లు, ఆచంట,భీమవరం, ఉండిశాసనసభ నియోజక వర్గాలు ఆయనకు సుపరిచితమే. ఇక కొత్తగా ఏలూరు రెవెన్యూ డివిజన్లోని తాడేపల్లిగూడెం,కొవ్వూరు రెవిన్యూ డివిజన్లోని తణుకు నియోజకవర్గంలో కొత్తగాఏర్పడిన పశ్చిమగోదావరిజిల్లాలో చేరాయి. చెప్పాలంటే సమిత్ కుమార్ గాంధీ అదే నరసాపురంరెవిన్యూడివిజన్(ఎక్కువ భాగం) పశ్చిమ గోదావరి జిల్లాగా ఏర్పడడంతో మళ్లీ అదే ప్రాంతానికి ఆయన కలెక్టర్గా రావడం పని చేయనుండడం విశేషం. సబ్ కలెక్టర్ అయితే నేడు కలెక్టర్ అయ్యారు.హర్యానా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతం రోహతక్ జిల్లాకోనూర్గ్రామంలోని మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన కష్టపడి చదువుకుని పైకి వచ్చారు. చిన్నప్పుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే ఆయన విద్యాభ్యాసం చేశారు. తర్వాత కాలంలో ఇంజనీరింగ్ చేసి ఐటి ప్రొఫెషనల్గా గురుగావ్లో4 సంవత్సరాలు పాటు పని చేశారు. తర్వాత సివిల్స్ రాసి 2014లోఐఏఎస్కు ఎంపికయ్యారు. ఆరోజుల్లోనే జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు తెలుసుకోవడానికి స్కిల్స్ను డెవలప్మెంట్స్ను పెంచుకోవడానికి ఇంటర్నెట్తో పాటు పత్రికలను కూడా ఆయన అధ్యయనం చేసేవారు యువత కష్టపడి చదువుకోవాలని, స్కిల్స్ ,సామాజిక స్పృహ కలిగి ఉండాలని ప్రశ్నించే తత్వంఉండాలనిఆయన భావించేవారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ లో అనంతపురంలో ట్రైనీ కలెక్టర్గా పనిచేసిన సుమీత్ కుమార్ గాంధీ తర్వాత నర్సాపురం సబ్ కలెక్టర్గా శ్రీకాకుళం,తూర్పు గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్గా,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్గా పనిచేసారు.ఆయనను ఎన్నికల కీలక సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్గా నియమించడం గమనార్హం.

ఓటర్ల దరఖాస్తుల పరిశీలనకు
2 ప్రత్యేక బృందాలు

- ఫారం-7కి 1శాతం మించితే పరిశీలన
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్న్యూస్ : నియోజకవర్గ పరిధిలో పారం-7కి ధరఖాస్తులు 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆఓట్లను తొలగింపు పరిశీలనకు 2 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలోబుధవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి , కలెక్టరేట్ ఏవో కె.కాశీవిశ్వేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులుడి.రత్నబాబు(బిఎస్పి),నెరుసు నెలరాజ(బిజెపి), పి.ఆదిశేషు (సిపిఎం),ఆర్.సత్యనారాయణ(ఆమ్ఆద్మీ),పాలిప్రసాద్(టిడిపి), కలవ కొల్లు సాంబ(వైఎస్ఆర్సిపి) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవలవిడుదల చేసిన తుది ఓటర్ల జాబితా పరిశీలన చేసిందీ లేనిదీ ఆయా రాజకీయపక్షాల ప్రతినిధులను కలెక్టర్ ఆరా తీశారు.ఈసందర్భంగాజిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఫారం-7 కి ధరఖాస్తులు 1 శాతం లోపు,పైన ఉంటే వాటిని పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో డిప్యూటీ కలెక్టర్లతో కూడిన రెండు బృందాలను నియమించామన్నారు.కమిటీ పరిశీలన అనంతరం సంబంధిత ఓట్ల తొలగింపుకు జిల్లా ఎన్నికల అధికారిగా తాము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదే 1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర స్థాయిలో కమిటీ పరిశీలించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదలనాటికి 16,24,416 ఓట్లు నమోదుకాగా అనంతరం కొత్తగా ధరఖాస్తుచేసిన వాటి పరిశీలన అనంతరం 16,25,618 కు చేరిందన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 14వ తేదీకి అందిన ధరఖాస్తుల్లో 17,010 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు.

వాటిలో ఫారం-6 కింద 4,034, ఫారం-7 కింద 7,562,ఫారం-8 కింద 5,414 పరిశీలనలో ఉన్నాయన్నారు. వీటన్నింటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇవి సప్లమెంట్ ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు.

మంచినీటి పైపులైన్లకు భూమి పూజ

ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ జయ మంగళ

కైకలూరు, మేజర్ న్యూస్ : శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కలిసి పాల్గొని,ఈ రోజు కైకలూరు మండలం చటాకాయ గ్రామంలో 36 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులు ద్వారా మంజూరై నిర్మించ బోతున్న మంచి నీటి పైపు లైను పనులభూమిపూజ కార్యక్రమం లోని పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను లాంచనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలనే లక్ష్యంతో, గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మీరందరు ఆశీర్వదించాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, జిల్లా వైసీపీ కార్యదర్శి మహ్మద్ జహీర్, సర్పంచ్ ఘంటసాల శేషారావు, ఎంపీటీసీ సైదు లక్ష్మి, ఉపసర్పంచ్ రమాదేవి, నత్తగుల్లపాడు సర్పంచ్ ముంగర రామకృష్ణ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ సూర్య పాఠశాలలో
సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం

నరసాపురం, మేజర్ న్యూస్: పట్టణము లోని శ్రీ సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారు నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా జరిగింది.వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో సరస్వతి పూజ, అక్షరాభ్యాస కార్యక్రమాలు బుధవారం శోభయమా నంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం అశ్విని హాస్పిటల్ డాక్టర్ పద్మావతి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఎన్నో విశిష్ట యాగాలు నిర్వహించిన ప్రముఖ సిద్ధాంతిపెద్దింటి అనిల్ కుమార్ఆచార్యులు గణపతి, సరస్వతుల పూజలు నిర్వహించి, వందలాదిగా విచ్చేసిన చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా గురుసహస్రవధానిడా.కడిమిళ్ళ వరప్రసాద్ వ్యవహరిస్తూ, తన 40ఏళ్ళ వృత్తి జీవితానుభవంలో ఇంతటి ఘనమైన అక్షరాభ్యాస క్రతువును చూడలేదని అన్నారు.
శ్రీ సూర్య స్కూల్ కరెస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, స్కూల్ డైరెక్టర్ ఘంటసాల హేమవల్లీ, అకడమిక్ అడ్వైసర్ బోయి రామచంద్ర రెడ్డి,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కాసా జానకి రామ్,స్కూల్ ఇంచార్జ్ దాసరి శ్రీ కళ ,స్కూల్ ఏ ఓ పులపర్తి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత

ప్రభుత్వ విప్ ముదునూరి

నర్సాపురంరూరల్,మేజర్న్యూస్ : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పసలదీవి గ్రామంలో రూ:54.10, లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు 4,ఆవాసములకు సంబంధించిన పైపులైను నిర్మాణపనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానిక తుఫాన్ రక్షిత భవనంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ లేని విధంగా ఈ ఐదు సంవత్సరాలు కాలంలో నియోజకవర్గం నకు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు పనులు వేగంగా చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో పాలన ఈ ప్రభుత్వంలో పాలన తేడా గమనించాలని ఆయన అన్నారు. గ్రామాల్లో సచివాలయం వ్యవస్థ ద్వారా పాలనాను ప్రజల వద్దకి చెరువు చేయటం జరిగిందని ఆయన అన్నారు.పసలదీవి గ్రామంలో 13 కోట్లు సంక్షేమం 17 కోట్లు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులకి నేరుగా వారిబ్యాంకుఖాతాలోడబ్బులువేయటం జరుగుతుందని ఆయన చెప్పారు. గ్రామంలో అభివృద్ధి పనులకు కొరకు నాలుగు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి నిధులు సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.గ్రామంలో కావలసిన నీటి అవసరాల కన్నా రెట్టింపు నీటిని అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ,వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీటీసీలు పులపర్తి రాంబాబు, మల్లుల సత్యనారాయణ, మైలా బత్తుల శ్రీను, చిన్నమిల్లి చందు, పాల రాంబాబు,లేస్ పార్క్ అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, పిఎసిసి చైర్మన్ కొట్టు వెంకట్రావు, కొట్టు ఏడుకొండలు, పులపర్తి త్రిమూర్తులు, కొట్టు రంగారావు, పులపర్తి లీలా నాగేశ్వరరావు, గుత్తుల మహేష్, ఆర్డబ్ల్యూ ఎస్ఎస్ఎఈలోకేష్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహం ఇవ్వండి
మున్సిపల్ కార్యాలయం ముట్టడి

పాలకొల్లు, మేజర్ న్యూస్: పట్టణంలో రామయ్య హాలు కాలనీలో తలెత్తిన వివాదం ముదిరి పాకాన పడింది, బుధవారం హిందువుల కొంతమంది మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు, వైష్ణవి అమ్మవారి విగ్రహాన్ని మున్సిపల్ కమిషనర్ తన కార్యాలయంలో భద్రపరచడంతో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ కొంతమంది నినాదాలు చేస్తూ గేటు ఎదురుగా బయటయించారు, పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొని వారిని లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు, ఉదయం నుండి సాయంత్రం వరకు ధర్నా చేశారు, నర్సాపురం డిఎస్పి మనోహర చారి, నరసాపురం సబ్ కలెక్టర్ అంబారీష్ భక్తులతో చర్చలు జరిపారు.

పిఎం ఉపాధి కల్పన దరఖాస్తుల తిరస్కరణ పట్ల కలెక్టర్ అసంతృప్తి

-గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లు
- ప్రధాన బ్యాంకు శాఖలన్నీ 2,3 డైరీలు ఏర్పాటు చేయాలి

ఏలూరు,మేజర్న్యూస్ : ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం కింద అందిన ధరఖాస్తుల్లో అత్యధికంగా తిరస్కరణపై జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ(డిసిసి) 4వ త్రైమాసిక బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ (పిఎంఇజిపి) కిందఉపాధికల్పించేందుకుఎంతో ప్రాధాన్యతనిస్తున్న ప్పటికి అందుకు సంబంధించి వివిధ బ్యాంకులకు 580 ధరఖాస్తులు రాగా వాటిలో 223 తిరస్కరణకు గురికాగా వాటిలో కేవలం హెచ్డిఎఫ్సిబ్యాంకు117 ధరఖాస్తులను తిరస్కరించడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అదే విధంగా మరో 79 ధరఖాస్తులను పెండింగ్లో పెట్టారని ఇందుకు గలకారణాలను ధరఖాస్తు వారీగా నివేదిక రూపొందించి వచ్చే సమావేశంకిసమర్పించాలని సంబంధిత బ్యాంకు అధికారును కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.జిల్లాలో అర్బన్ ప్రాంతంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమల(యంయస్యంఇ) యూనిట్లు నెలకొల్పేం దుకు బ్యాంకర్లు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. డిసిసి కన్వీనర్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎం. గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించి డిశంబరుకిరూ.5,817 కోట్లుస్వల్పకాలిక వ్యవసాయ రుణాలు అందించడం జరిగిందన్నారు. సమావేశంలో సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజరు డి.నీలాద్రి,ఆర్బిఐకి చెందిన ఎల్డిఓ పూర్ణిమ,నాబార్డ్ డిడిఎం అనీల్ కాంత్,ఎల్డిఎం డి.నీలాద్రి,డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, పశు సంవర్ధక శాఖజెడి డా.జి.నెహ్రూబాబు, మెప్మా డిపి ఇమ్మానియేల్, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్ ,జిల్లా మైనాటికీ సంక్షేమాధికారి ఎన్.ఎస్. కృపావరం, వివిధ శాఖల అధికారులు, పలు బ్యాంకుల జిల్లా కో-ఆర్డినేటర్లు, మేనేజర్లు పాల్గొన్నారు.

మొగల్తూరు డిప్యూటీ తాసిల్దారుగా సూర్యనారాయణ రాజు

మొగల్తూరు,మేజర్న్యూస్:తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్గా కూ నపరాజు సూర్యనారాయణ రాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పాలకోడేరులో ఆయన పని చేశారు. మొగల్తూరులో పనిచేసిన నరేష్ పాలకోడేరుబదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టినసూర్యనారాయణరాజుకు కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సాధికారికతకు
ప్రాధాన్యత ఇస్తూ జాబ్ మేళా

భీమడోలు,మేజర్న్యూస్ : జపాన్ దేశానికి చెందిన లిక్సిల్ ఇండియా సానిటరీ వేర్ (భీమడోలు మండలం అంబర్ పేట కేంద్రంగా పనిచేస్తున్నసంస్థ మహిళా సాధికారికతకు ప్రాధాన్యత ఇస్తూ జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని, భీమడోలుకు చెందిన గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.గౌతమ్ కుమార్ తెలిపారు. భీమడోలు లోని గీతాంజలి కళాశాల వేదికగా వేదికగా బుధవారం కేంద్ర ప్రభుత్వ ఉపాధి కల్పన శాఖ, సెట్ వెల్, జిల్లాకు చెందిన ఉపాధి కల్పన మరియు శిక్షణా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకులకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ ఆర్ సత్యనారాయణ, ఉదయ్ కిరణ్ సహకరించారు. స్థానికంగా సాఫ్ట్వేర్ రంగం మినహా ఇతర రంగాల లోని ప్రొడక్షన్ విభాగములో మహిళలకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉంటాయి. కానీ దీనికి భిన్నంగా లిక్సిల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా తనకు గల ఉద్యోగులలో 80 శాతం వరకు మహిళలు ఉన్న నేపథ్యంలో అదే ఒరవడిని స్థానికంగా అమలు చేసేందుకు ఉపాధి కల్పనలో మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తున్నట్టు ఆ సంస్థ మానవ వనరుల విభాగం అధికారులు రామ్మోహన్ రావు ,లోకేష్ తెలిపారు. మహిళలకు సంస్థ నిబంధనల మేరకు వివిధ సౌకర్యాలు కల్పిస్తూ 17వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని, వారి అనుభవం ,సామర్థ్యం ప్రదర్శన ఆధారంగా మరింత ఎక్కువగా వేతనాలు ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు. మహిళలకు ప్రత్యేకించిన ప్రొడక్షన్ విభాగంలో ఉపాధి కోసం కనీస విద్యార్హత పదవ తరగతి 20 సంవత్సరాలు దాటిన 300కు పైగా మహిళా దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఇదే క్రమంలో వెల్డర్ ,ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాల్లో అప్రెంటిస్ శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మధు భూషణరావు, ఎన్సీఎస్ కోఆర్డినేటర్ జి ప్రవీణ కృష్ణ హాజరయ్యారు.

ఇంచార్జి ఎంపిడిఓ శ్రీనివాసులకు అభినందనలు

పెదవేగిజి,మేజర్న్యూస్ :పెదవేగి ఇంచార్జి ఎంపిడిఓ గా ఇటీవల తాత్కాలికంగా నియమించబడిన బి శ్రీనివాసులుని బుధవారం మండల పరిషత్ ఏఓకెవి జాన్సన్.గార్లమడుగు సర్పంచ్ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి అభినందనలు తెలియజేశారు .అనుభవం కలిగిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి చేందాలని వారు ఆకాంక్షించారు.

జగనన్నఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ

నరసాపురం, మేజర్ న్యూస్ :పురపాలక సంఘ పరిధిలోనిగాంధీనగర్ సచివాలయంలో 16,17 వార్డులకు గాను జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2హెల్త్‌క్యాంపును చైర్ పర్సన్‌బర్రె శ్రీవెంకటరమణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలంతా ఆరోగ్యంగా ఉండాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి పెద్ద ఎత్తున సొమ్ము చెల్లించి నష్టపోకు ండా ఉండాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు,చింతా మాలతి,డాక్టర్ కే మోహన సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తూర్పు తాళ్లు విద్యార్థికి జేఈఈలో 95.5 శాతం మార్కులు

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని తూర్పు తాళ్లు గ్రామానికి చెందిన వడ్డీ అభి నాగ వెంకట ప్రదీప్ సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్ పరీక్షలో 95.5/సాధించాడు. ప్రస్తుతం రాజమండ్రి తిరుమల విద్య సంస్థ లో ఇంటర్ రెండవ చదువుతున్నాడు. అధికమార్కులు సాధించిన ప్రదీప్ ను జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, బిజెపి నియోజకవర్గ పులపర్తి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు అడ్డాల నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

మార్చి 3న పల్స్ పోలియో

- విజయవంతం చెయ్యాలి :డిఎం అండ్ హెచ్ఓ

భీమవరం,మేజర్న్యూస్ : స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో,బుధవారం ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే లైన్స్ అధికారి డా.మౌనిక స్టెఫీ అధ్యక్షతన నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా మార్చి 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా స్థాయి వర్కు షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకు చిన్నారులకు రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించేలా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చెయ్యాలన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయాలని, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే లైన్స్ అధికారి డా.మౌనికా స్టెఫీ, జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డా.డి సుధాలక్ష్మి, జిల్లా గణాంక అధికారి యంయస్ ప్రసాదు, ప్రోగ్రాం ఆఫీసరు డా. ధనలక్ష్మి, డా.భావన, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగు అధికారి వెంకట రత్నం, వియస్ ఆర్ కె కుమారి, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ వైద్యాధికారులు, అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్వైజర్లు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

భీమవరం,మేజర్న్యూస్ :బుధవారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి,తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిరస్మరణీయులని పేర్కొన్నారు.దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14వ తేదీన కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడులో ఒక దళిత కుటుంబంలో జన్మించారన్నారు. వీరు రాష్ట్ర మంత్రిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత వీరికే దక్కిందని, ఆయన సేవలు ఎంతో గొప్పవన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలందించడంతో పాటు ప్రజాహిత పాలన కోసం అనేక సంస్కరణలు అమలుచేసి అందరి మన్ననలను పొందారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమా మహేశ్వర రావు,జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారి యస్.లోకేశ్వరరావు, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డా.కె మురళీకృష్ణ, జిల్లా ట్రైబల్ అధికారి డి.పుష్ప రాణి, విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, ఏయస్ డబ్ల్యూవోలు, హాస్టల్ వెల్ఫేరు అధికారులు, వివిధ శాఖలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం పరిధిలో షాపుల నిర్వహణకు వేలం కమిషనర్ వెంకటేశ్వరరావు

నరసాపురం, మేజర్న్యూస్: పురపాలక సంఘమునకు సంబంధించి మండా సత్యనారాయణ మూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఫిష్ మార్కెట్ షాపులకు 40 షాపు రూములలో 20 షాపు రూములకు అనగా 11 నుండి 30 నెంబరు గల షాపు రూములకు బుధవారం పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించగా వేలము నందు 20 షాపులకు గాను బహిరంగ వేలం ద్వారా పురపాలక సంఘమునకు అధిక ఆదాయము చేకూర్చే విధ ముగా వేలం పాట యందు పాటదారులు హెచ్చుపాటలు పాడినట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. కౌన్సిల్ వారి అనుమతికి లోబడి పైన తెలిపిన 20 షాపురూముల హెచ్చు పాటదారులను నిర్ణయించియున్నారు. మిగిలిన 20 షాపులకు అనగా 1 నుండి 10 31 నుండి 40 షాపు రూములకు ది.16.02.2024వ తేదీ శుక్రవారం ఉదయం 11 గం.లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహిం చబడునని కమిషనర్ తెలిపారు. కావున ఈ షాపులలో వ్యాపారము చేసుకొనే ఆసక్తి గల పట్టణములోని వ్యాపారులు తమ ధరావత్తు సొల్వేన్సి సమర్పించి వేలం పాటల యందు పాల్గొనాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐనానాజీ, పాల్గొన్నారు.

ఆదర్శనీయులు దామోదరం సంజీవయ్య

- నివాళులు అర్పించిన కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. దామోదరం సంజీవయ్య 103వ జయంతిని పురస్కరిం చుకుని బుదవారం సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య క్రమశిక్షణ, పట్టుదల, ఓర్పు, సహనంతో అనేక విజయాలు సొంతం చేసుకున్నారని చెప్పారు. అలాంటి వాటిని నేటి తరం ఆయుధాలుగా మలుచుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి,సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వర రావు, డిఆర్‌డీఏ పిడిఆర్.విజయరాజు,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎన్ఎస్‌కృపవరం,మెప్మపిడి ఇమ్మయిన్యుల్,దళిత నాయకులు పొలిమేర హరికృష్ణ, మట్టారాజు, ప్రవల్లిక, మేతర అజయ్ బాబు, మెండెం సంతోష్ కుమార్,జంగా మధు సూధన రావు,పరిసి పోగు బాలరాజు,హెన్రి డోమినిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత నూతన కేంద్రం ప్రారంభం

ఏలూరు ,మేజర్ న్యూస్: ఏలూరులో స్థానిక పోస్టల్ కాలనీ ఏడవ రోడ్లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన కార్యాలయాన్ని ఎల్‌డిఓ పి.ఎమ్. పూర్ణిమ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మొత్తం వివిధ మండలాలలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని,సామాజిక భద్రతా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకము ,ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన , అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి వివిధ పథకాలు పొందాలని తెలియజేశారు. ఏలూరు జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవాలని, అలాగే బ్యాంకింగ్ ఆప్స్, క్యూ ఆర్ కోడ్ వాటి పై ప్రత్యేకమైన అవగాహన కలిగి నగదు రహిత లవాదేవీలు నిర్వహణకు, బ్యాంకింగ్ రుణాలు,భీమా పథకాలు, డిపాజిట్ బ్యాంకింగ్ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందాలో ఈ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం టీ.అనిల్ కాంత్, బ్యాంక్ రీజనల్ ఆఫీస్ ఎస్.శ్రీనివాస్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల జిల్లా సమన్వయకర్త ఎన్.అనిల్, ఏలూరు కౌన్సిలర్స్, పి.కళ్యాణి, కె.భాస్కర్, స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు , మేజర్ న్యూస్: పట్టణంలో 10వ వార్డ్ లక్ష్మీ నగర్ కాలనీలో 'జగనన్నతో జనం ంగోపన్నతో మనం' అనే పాదయాత్ర కార్యక్రమాన్ని గుడాల శ్రీహరి గోపాలరావు ప్రారంభించారు, ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ ప్రతి గడపలోనూ జగనన్న ప్రభుత్వం చాలా అద్భుతంగా ఉందని ప్రతి ఇంట్లోను పార్టీలకు అతీతంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు,పెన్షన్లు అమ్మ ఓడి విద్యాదీవెన జగనన్న ఆసరా నవరత్నాలు వాలంటరీ సచివాలయం వ్యవస్థ స్థాపించి ఈ ప్రభుత్వం చాలా అద్భుతంగా పని చేస్తుందని వచ్చే 2024 ఎన్నికలలో మేమందరం గోపన్న వెంటే ఉన్నామని పాలకొల్లు నియోజకవర్గం నుంచి గోపన్నని గెలిపించుకొని జగనన్నకి బహుమతిగా ఇస్తామని పాలకొల్లులో వైసిపి పార్టీ జెండా ఎగరవేస్తామని అక్కడి ప్రజలు తెలిపారు,

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిషన్ మెంబెర్ చెల్లె%శీ% ఆనంద ప్రకాష్ , టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషు బాబు ఏఎంసి చైర్మన్ సాలా దేవి నరసయ్య ఏఎంసి వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు వార్డ్ ఇంచార్జ్ చదవవాడ సల్మాన్ రాజు ,రాష్ట్ర మహిళా సెక్రటరీ మద్దా చంద్రకళ ,స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దపాటి పెద్దిరాజు ,వైసీపీ సీనియర్ నాయకులు ముచ్చర్ల శ్రీరామ్ , జిల్లా యూత్ అధ్యక్షులు కుచనపల్లి విన్సెన్ బాబు, పాలకొల్లు టౌన్ యూత్ అధ్యక్షులు మానుకొండ శీను బాబు పాలకొల్లు మండలం ఎంపీపీ చీటూరి కనక లక్ష్మీ , టౌన్ ఎస్సీ సేల్ అధ్యక్షులు కోట రత్న రాజు, పాలకొల్లు టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు గేదెల నరసింహారావు , సోషల్ మీడియా కోకన్వీనర్లు కెల్లా దుర్గారావు , బాకూరి నిరంజన్ , షేక్ మన్సూర్ , పాలకొల్లు టౌన్ వార్డ్ ఇన్చార్జిలు ధనాల శ్రీనివాస్ , యడ్ల సత్యనారాయణ , కొరగింజి శ్రీనివాసు పిల్లా సత్తిబాబు , అడ్డాల నారాయణ, గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డ్ మెంబర్ చిన్నమిల్లి గణపతి రావు , దేవస్థానం చైర్మన్‌లో కోరాడ శ్రీనివాసరావు , జోగి వెంకటేశ్వరరావు , నంబూరి గంగా పవన్ , మామిడి వెంకటేశ్వరరావు , వైసీపీ నాయకులు గవర బుజ్జి , రవి , నక్క చిత్రాంగ దాస్ నక్క సహదేవుడు మాముడూరి నాగమణి , రొక్కాల మేరి కారుముంచి కిరణ్ చదలవాడ జై బాబు గొంగోలు కవలమ్మ చదలవాడ లేయా సింధూరపు సౌజన్య తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

కుటుంబరావును ఆదుకోండి

లింగపాలెం,మేజర్న్యూస్ : ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం తోచిలుకరా యుడుపాలెం గ్రామానికి చెందిన పింగుల కుటుంబరావు. అనారోగ్యం చేత 2 కిడ్నీలు పాడైపోయి ప్రస్తుతం ఏలూరు సిరి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు, ఆపరేషన్ నిమిత్తం సుమారుగా 15 లక్షల రూపాయలు అవుతుందని వైద్యులు సూచించడంతో ఆ కుటుంబం ప్రతి ఒక్కరు సహాయాన్ని ఆశిస్తున్నారు. దయచేసి మానవతా దృక్పథంతో పెద్దమనస్సుతో ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నాం.సహాయం చేయదలచిన వారు ఈ క్రింది నెంబర్‌కి ఫోన్‌పే చేయగలరు 9676766261 పొదిల విజయ్

జిల్లా కలెక్టర్‌తో ఉద్యోగుల జెఏసి నేతల భేటీ

ఏలూరు,మేజర్న్యూస్ : జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ తో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెఏసీ పక్షాన ఉద్యోగుల డిమాండ్స్ పై ఉద్యమ కార్యాచరణలో భాగంగా మెమోరాండం సమర్పించిన జెఏసి చైర్మన్ చోడగిరి శ్రీనివాస్,కన్వీనర్ నెరుసు రామారావు,జెఏసి భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు,రవి కుమార్ రుద్రాక్ష,అలీ,పి.వి నర్సింహా రావు(యూటీఎఫ్),పువ్వుల ఆంజనేయులు,పిఆర్‌టియు రామారావు,ఎన్ఎంయు,ఎపిఎస్ఆర్‌టిసి గగులోతు కృష్ణ, ఎపిటిఎఫ్,శ్రీధర్ రాజు,పంచాయతీ రాజ్,కె.సత్యనారాయణ, ట్రెజరీ గంగాధర్, బైగ్,అగ్రికల్చర్ మాదాసు సాంబ శివ రావు,పబ్లిక్ హెల్త్.యాసలపు శ్రీను,ఎస్.శివ రమేష్, ఐటిఐ మెరుగు ఫణి,పశు సంవర్ధక శాఖ,పూడి శ్రీనివాస్,సోషల్ వెల్ఫేర్, ఇతర సంఘాల నాయకులు, ప్రతినిధులు ఉన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం

భీమడోలు,మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నేవారి గూడెం ఎంపిపి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ తెలిపారు. బుధవారం పాఠశాలలో వసంత పంచమి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పాఠశాలలో నూతనంగా చేరేందుకు వచ్చిన 12 మంది విద్యార్థులకు ఆయన అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో నిర్వహించిన సర్వే సందర్భంగా వీరందరూ పాఠశాలలో చేరవలసి ఉన్నట్లు గుర్తించామన్నారు. నూతనంగా చేరేందుకు వచ్చిన విద్యార్థులకు సంప్రదాయ రీతిలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వపరంగా మంజూరైన పథకాల లబ్ధిని వారికి అందజేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

పాలకొల్లు మాంటిసోరిలో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం

పాలకొల్లు,మేజర్న్యూస్: వసంత పంచమి పర్వదిన దేశవ్యాప్తంగా పవిత్ర అక్షర స్వీకార మహోత్సవ కార్యక్రమంలో భాగంగా, బుధవారం పాలకొల్లు లజపతిరాయ్ పేటలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది చిన్నారులు తల్లిదండ్రులతో సహా పాల్గొని అక్షర స్వీకార మహోత్సవాన్ని కావించారు. వేద పండితుల ఆధ్వర్యంలో కొనసాగినటువంటి లక్ష్మీ గణపతి హోమం, సరస్వతీ పూజ అనంతరం ఈ అక్షర స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబరు మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పాలకొల్లు మాంటిసోరి స్కూల్లో ఈ విధంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని సుమారు 120 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ అక్షరాలు దిద్దడం సంతోష్కరమని, క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం చేస్తున్న మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యం కొనసాగిస్తూన్న కార్యక్రమం బహుద ప్రశంసనీయమని అని అన్నారు.

పాలకొల్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సనాతన సంప్రదాయాల్ని కొనసాగించేటువంటి క్రమంలో జరిగినటువంటి పవిత్ర కార్యక్రమంలో భాగస్వామి అవడం సంతోషకరమని, చిన్నారులకు విలువలతో కూడినటువంటి విద్యను అందించడం ఎంతో అవసరం అని దానికి గాను తల్లిదండ్రులు చిన్నప్పటినుంచి శ్రద్ధ వహించాలని సూచించారు. స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవి కృష్ణ వర్మ సారథ్యంలో సాగిన కార్యక్రమంలో, డైరెక్టర్ చిలుకూరి కుమార్ ప్రిన్సిపాల్ ఎస్ పి ఎస్ ప్రకాష్ రావు ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది, తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ శర్వాణి విద్యాసంస్థలో ఘనంగా సరస్వతి పూజ

ఏలూరు విద్యా విభాగం, మేజర్ న్యూస్:ఏలూరులో స్థానిక కొత్తపేటలో ఉన్న శ్రీ శర్వాణి విద్యాసంస్థల్లో బుధవారం నాడు సరస్వతీ పూజ వేడుకలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వేద పండితుల ఆశీర్వచనాలతో అక్షరాభ్యాసం చేశారు. అనంతరం శ్రీ శర్వాణి యాజమాన్యం వారు నిర్వహించిన పూజా కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల అసరా చెక్కుల పంపిణీ

వేలేరుపాడు, మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు గతంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాద యాత్ర లో బాగంగా డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం వారి బ్యాంక్ రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్న మాట ప్రకారం డ్వాక్రా రుణాలను దశల వారీగా తిరుస్తున్నామని పోలవరం నియోజవర్గ సమన్వయ కర్త తెల్లం రాజ్య లక్ష్మి పేర్కొన్నారు.బుధ వారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణ లో ఆసరా చెక్కుల పంపిణీ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి నిర్దేశించిన గడవు ప్రకారమే వాటిని అమలు చేస్తున్న ప్రభుత్వమని అన్నారు.గత ప్రభుత్వానికి వై యస్ ఆర్ సీపీ ప్రభుత్వానికి మధ్య న గల పరిపాలన,ప్రజా సమస్యలను సాధ్యమైన త్వరగా తీర్చి ప్రజలకు చేరువైయ్యామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశగాని శ్రీని వాస్,యంపిపి వాళ్ల లక్ష్మీ దేవి,జడ్ పీ టీ సీ గుజ్జా రామ లక్ష్మీ, వై స్ యంపిపి కేశ గాని వెంకటే శ్వరమ్మ,సీనియర్ నాయకులు కామినేని వెంకటేశ్వం ్రావు,గుద్దేటి భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.

బాలీవుడ్ బిగ్గెస్టాక్షన్‌స్టర్ గదర్ 2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకుమీ జీ తెలుగులో!



రాజమండ్రీ, 14 ఫిబ్రవరి 2024: తెలుగు ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందినఛానళ్లలో ఒకటైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అందివచ్చిన ప్రతిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగుప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరో బ్లాక్బస్టర్ హిట్ని ఈ ఆదివారం కానుకగాఅందించనుంది.

2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా తెలుగులో ప్రసారం చేయనుంది. ఎమోషనల్ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో!తెలుగు ప్రేక్షకులుఎంతగానో ఎదురుచూస్తున్న గదర్ 2 సినిమాను తెలుగు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారంచేయనుంది. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కింది. బాలీవుడ్ స్టార్యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్) ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కింది. జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ)ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథ.థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైంది. కాబట్టి,తెలుగు ప్రీమియర్గా ప్రసారం కానున్నబాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా గదర్ 2ని జీ తెలుగు వేదికగా ఈ వారాంతంలో మీరూ మిస్సవకుండావీక్షించండి!

16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్

ఏలూరు,మేజర్న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల నుండి ఫిర్యాదులు స్వీకరించుటకు 'ఎంప్లాయి గ్రీవెన్స్' కార్యక్రమం ఈనెల 16వ తేదీ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేయుచున్న ఉద్యోగులకి సంబంధించిన గ్రీవెన్స్‌లు ఏమైనా ఉన్న యెడల అట్టి గ్రీవెన్సులను దరఖాస్తులో పొందుపరచి అర్జీదారులు తమ సి.ఎఫ్.ఎం.ఎస్.ఐ.డి., ఎంప్లాయి గుర్తింపు నెంబరు,ఆధార్ కార్డు నెంబరులతో 'ఎంప్లాయి గ్రీవెన్స్' కార్యక్రమమునకు హాజరు కావాలని కోరారు.